టెక్స్‌టైల్ పార్క్ ప్రధాన గేటు ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

## యారన్ సబ్సిడీ తగ్గింపుపై ఆగ్రహం

- యథావిధిగా అందించాలని సీఐటీయూ నాయకుల డిమాండ్
- కార్మికులతో కలిసిటెక్స్‌టైల్‌పార్క్ ప్రధాన గేట్ ఎదుట ధర్నా
- కార్మికులపై ప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడుతోంది
- పవర్‌లూం వర్కర్స్ యూనియన్‌జిల్లా అధ్యక్షుడు రమణ

సిరిసిల్ల రూరల్, జూన్ 16: యారన్ సబ్సి డీ తగ్గిస్తే ఊరుకోబోమని, గత ప్రభుత్వం మాదిరిగా మీటర్‌కు ₹1.42పైసలు అం దించాలని నేత కార్మికులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివా రం టెక్స్‌టైల్ పార్క్ ప్రధాన గేటు ఎదుట ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులపై కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంభించడం దుర్మార్గన్నారు. వారికి మేలు చేయడమే ప్రభుత్వం ఉద్దేశమైతే యా రన్ సబ్సిడీని పెంచి, గతంలో మాదిరిగా మీట ర్‌కు ₹1.42పైసలు వెంటనే అందించాలన్నారు. ఇతర సంక్షేమ పథకాలను కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు మేలు చేసిన గత ప్రభుత్వ పథకాలను యథావి ధిగా కొనసాగించాలన్నారు. లేదంటే రెండుమూడు రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. అవసరమైతే టెక్స్‌టైల్ పార్క్ విధులను బహిష్కరిస్తా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్క్ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, సుంకటి మహేశ్, దూస రాజమల్లు, ఆంజనేయులు, దూడం సంపత్, రాజశేఖర్, రమేశ్, శ్రీకాంత్, వెంకటేశ్, భాస్కర్, రాజశేఖర్, కుమార్, నరేశ్, అంబదాస్, రంగయ్య, వేణు, అశోక్, రాజేశ్, కన కయ్య ఉన్నారు.

# కఠిన శిక్షపడేలా చూస్తాం

- చిన్నారి కుటుంబానికి అండగా ఉంటాం
- తండ్రికి ఆసిఫాబాద్‌లో ఉద్యోగం కల్పిస్తాం
- రైస్ మిల్ యాజమాన్యం ద్వారా రూ.5.50లక్షలు,
- రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.2.50లక్షల పరిహారం అందిస్తాం
- మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క
- సుల్తానాబాద్‌లో బాధిత కుటుంబానికి పరామర్శ

నీపీతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క

పెద్దపల్లి, జూన్ 4 (నమస్తే తెలంగాణ): చిన్నారిపై లైంగికదాడి చేసి హత్య చేసిన నిందితుడికి చట్ట పరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్, గ్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో మమత ఇండస్ట్రీస్ రైస్ మిల్లు వద్ద ఇటీవల ఆరేండ్ల పాపపై అఘాయిత్యం చేసి హత్య చేసిన ప్రదేశాన్ని ఆదివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, విజయరమణారావుతో కలిసి మంత్రులు పరిశీలించారు. ఆ చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను రామగుండం సీపీ శ్రీనివాస్ మంత్రులకు వివరించారు. ఆనంతరం సుల్తానాబాద్‌తో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యం చేసి, హత్య చేసిన ఘటన చాలా కలిచివేసిందన్నారు. నిందితుడికి కఠిన శిక్ష తప్పదన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన శిక్ష పడేలా సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రతి ఇంట్లో పని చేసే డొమెస్టిక్ హెల్పర్, ప్రతి పరిశ్రమలో పని చేసే వర్కర్ల బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేసిన తర్వాతనే వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లాలోఉద్యోగం కల్పించేందుకు కలెక్టర్‌తో మాట్లాడామని, అలాగే వారికి సొంత ఇల్లు మంజూరు, వారి మరో పాప చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయికి అలవాటు పడ్డ వారే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని, అలాంటి మాదక ద్రవ్యాలకు ఉక్కుపాదంతో అణిచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్‌లో చిన్నారిపై జరిగిన ఘటన యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్ ద్వారా రూ.5.50లక్షలు అందేలా చూస్తామని, ప్రభుత్వం నుంచి మరో రూ.2.50లక్షలు అందేలా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, జిల్లా కలె క్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ ఎం.చేతన, ఏసీపీలు గజ్జిక్రిష్ణ, రమేశ్, సీఐ కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 16 : పీఎంఆర్ బాల పురస్కారాల కోసం అర్హత కలిగిన బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధైర్య సాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్, టెక్నాలజీ, పర్యావరణం,కళలు, సంస్కృతీ సాంప్రదాయాలు, తదితర రంగాల్లో ప్రతిభ చూపిన 18 ఏళ్ల లోపు బాల బాలికలు జూలై 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాజక్కపల్లి నబ్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలు

## రహదారి ఇలా.. వెళ్లేది ఎలా?

అధ్వానంగా కరీంనగర్ – రాయపట్నం రోడ్డు

కరీంనగర్ – రాయపట్నం రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో అధ్వానంగా మారింది. ముఖ్యంగా వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి పరిధిలో నిత్యం వందల కొద్ది భారీ వాహనాలు అధిక లోడ్‌తో వెళ్తుండడంతో ప్రమాదకరంగా తయారైంది. వర్షం కురిస్తే వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధాన రోడ్డు ఇంత అధ్వానంగా మారినా సంబంధిత అధికారులు మాత్రం 'మామూలు'గానే తీసుకుంటారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రోడ్డును బాగు చేసి, అధిక లోడ్‌తో వచ్చే వాహనాలను అదుపు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- వెల్గటూర్, జూన్ 16

## దివ్యాంగుల కోటా తుది ఫలితాలెప్పుడు?

- 4నెలలుగా పెండింగ్‌లోనే పీడబ్ల్యూడీ జాబితా
- మెడికల్ టెస్టులు ముగిసినా ఫలితాలు వెల్లడించని ట్రిబ్
- పెండింగ్‌లో 7వ జోన్ అభ్యర్థుల లిస్టు

హైదరాబాద్, జూన్16 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో దివ్యాంగుల కోటా అభ్యర్థుల తుది జాబితా వెల్లడిలో తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నది. ఇతర అన్ని క్యాడర్ పోస్టుల ఫలితాలను ప్రకటించినా, దివ్యాంగుల కోటా అభ్యర్థులను ఇప్పటివరకు వెల్లడించలేదు. 1:2 జాబితాను ప్రకటించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించినా తుది జాబితాను ప్రకటించకపోవడంతో అభ్యర్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. 9,210 గురుకుల పోస్టులకు సంబంధించి ట్రిబ్ నియామక ప్రక్రియ చేపట్టింది. డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ, లైబ్రేరియన్ పోస్టులకు తొలుత 1:2 నిష్పత్తిలో మెరిట్ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. అందులో పీడబ్ల్యూడీ కోటా అభ్యర్థులు సైతం ఉన్నారు. గత ఫిబ్రవరిలో అలాట్‌మెంట్ ఆర్డర్లను సైతం అందజేసింది. అందులో పీజీటీ పోస్టుల పీడబ్ల్యూడీ అభ్యర్థులు సైతం ఉన్నారు. డీఎల్, జేఎల్, టీజీటీ పోస్టులకు మాత్రం పీడబ్ల్యూడీ కోటా అభ్యర్థుల 1:1 జాబితాను మాత్రం ఇప్పటివరకు ట్రిబ్ ప్రకటించనేలేదు. త్వరలోనే ఆ జాబితాను విడుదల చేస్తామని చెప్పి ఫిబ్రవరిలోనే ట్రిబ్ వెబ్‌నోట్‌ను పెట్టింది. 4 నెలలు గడిచినా ఇప్పటివరకు దానిపై ఉలుకూపలుకు లేదు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా 7వ జోన్ పరిధిలో 1:1 అభ్యర్థుల జాబితాను సైతం ట్రిబ్ ప్రకటించలేదు. ఎన్నికల కోడ్ ముగిసి 10 రోజులు దాటినా ట్రిబ్ స్పందించకపోవడంపై ఆయా అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు.

### '30 నెలల్లో అమరావతి నిర్మాణం'

హైదరాబాద్, జూన్16 (నమస్తే తెలంగాణ): వచ్చే 30 నెలల్లో అమరావతిలో ఏపీ రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతామని ఏపీ మంత్రి నారాయణ వెల్లడించారు. వెలగపూడిలో ఆదివారం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. మూడు దశల్లో చేపట్టనున్న రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్ల వ్యయం అవుతుందని, మొదటి దశ పనులకు 48 వేల కోట్లు ఖర్చవుతుందని వివరించారు. 15 రోజులపాటు అధ్యయనం చేసి నిర్దేశిత గడువుతో పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

### టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : తెలుగు దేశం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఏపీ అధ్యక్షుడిగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడుకు మంత్రిగా అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో బీసీ-యాదవ వర్గానికి చెందిన పల్లాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

రామాయంపేట, జూన్ 16: ఆన్‌లైన్ బెట్టింగ్‌తో ఆర్థికంగా నష్టపోయిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన దొమ్మాట భానుప్రసాద్ (24) కొన్నిరోజులుగా ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు పెడుతూ రూ.1.50 లక్షలు పోగొట్టుకున్నాడు. తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఐదురోజుల క్రితం తన వ్యవసాయ బావివద్దకు వెళ్లి పురుగు మందు తాగాడు. వెంటనే కుటుంబీకులు రామాయంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లుడిని హతమార్చిన మామ

### జోగుళాంబ గద్వాలలో ఘటన

ఉండవెల్లి, జూన్ 16 : కూతురిని వేధిస్తున్నాడన్న కోపంతో ఓ తండ్రి అల్లుడిని హతమార్చాడు. ఈ ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల కేంద్రంలో శనివారం అర్ధ రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన చాకలి మద్దిలేటి, రాములమ్మ దంపతుల కూతురు మహేశ్వరిని ఏపీలోని కర్నూల్ జిల్లాకు చెందిన దేవేందర్(36)తో ఆరేండ్ల కిందట పెండ్లి చేశారు. వీరికి ఇద్దరు సంతానం. దేవేందర్ మద్యానికి బానిసై భార్యను వేధించేవాడు. ఈ క్రమంలో మద్దిలేటి తన కూతురిని పదిరోజుల కిందట ఉండవెల్లికి తీసుకొచ్చాడు. కాగా, దేవేందర్ శనివారం మద్యం తాగి రాత్రి 10:30 గంటలకు ఉండవెల్లికి కొచ్చి మరోసారి గొడవపడి నిద్రపోయాడు. అర్ధరాత్రి కాగానే మద్దిలేటి తన ఇంటి ముందున్న బండరాళ్లు, సిమెంట్ ఇటుక తీసుకొచ్చి దేవేందర్ తలపై మోది హత్య చేశాడు. మరో గదిలో ఇద్దరు పిల్లలతో పడుకున్న మహేశ్వరి తెల్లవారుజామున లేచి చూడగా తన భర్త రక్తపుమడుగులో పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారమిచ్చింది. నిందితుడు మద్దిలేటి పరారీలో ఉన్నాడు. మృతుడి తల్లి జయమ్మ పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.

## తల్లికి క్యాన్సర్.. పట్టించుకోని కొడుకులు

- చికిత్స కోసం రూ.15 లక్షలు అప్పు చేసిన తండ్రి
- తండ్రి పేరిట భూమి అమ్మకానికి నిరాకరణ
- పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- న్యాయం చేయాలని వేడుకుంటున్న వృద్ధ దంపతులు

దొనికెల శంకరయ్య, విజయ దంపతులు

వేలేరు, జూన్ 16: హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లికి చెందిన దొనికెల శంకరయ్య తన భార్య విజయకు క్యాన్సర్ వచ్చింది. చికిత్సకు చేసిన అప్పు తీర్చేందుకు తన పేరిట ఉన్న రెండెకరాలు అమ్మడానికి ప్రయత్నించగా, కొడుకులు అడ్డువస్తున్నారని ఆయన మీడియాతో వాపోయారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించు కోవడంలేదని పేర్కొన్నారు. శంకరయ్య దంపతులకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉండగా.. అందరికీ వివాహమైంది. సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా.. ఇద్దరు కొడుకులకు చెరో 4 ఎకరాల భూమిని పంచి తన పేరిట 2 ఎకరాల భూమిని ఉంచుకున్నాడు. ఇటీవల శంకరయ్య భార్య విజయకు క్యాన్సర్ నిర్ధారణ కాగా.. చికిత్స కోసం సుమారు రూ.15 లక్షల అప్పు చేశాడు. వీటిని తీర్చేందుకు శంకరయ్య తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిని అమ్ముదామంటే ఇద్దరు కొడుకులు అడ్డుపడుతున్నారు.కొడుకులపై వేలేరు ఎస్సై, ధర్మసాగర్ సీఐ, కాజీపేట ఏసీపీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని శంకరయ్య దంపతులు వాపోయారు. 'మీరు ఎక్కడికి పోయినా మాకు ఏం కాదని, మాకు మంత్రి పొన్నం ప్రభాకర్ అండదండలు ఉన్నాయి' అని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.

## కరీంనగర్ బస్టాండ్‌లో వలస కూలీ ప్రసవం

### పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బంది.. తల్లీబిడ్డ క్షేమం

తెలంగాణచౌక్, జూన్ 16: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం ఓ వలస కూలీ ప్రసవించింది. ఆర్టీసీ సిబ్బంది సహాయం తో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి ఇటుక బట్టీలో ఒడిశా రాష్ట్రానికి చెందిన కుమారి-దులా దంపతులు పనిచేస్తున్నారు. కుమారి గర్భవతి కావడం, నెలలు నిండటంతో డెలివరీ కోసం సొంత రాష్ట్రానికి వెళ్లేందుకు అదివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చారు. బస్సు కోసం ఎదురుచూస్తుండగా.. ఇంతలో కుమారికి నొప్పు లు మొదలయ్యాయి. సి బ్బంది వెంట నే ఏటీఎం రజనీకృష్ణ, స్టేషన్ మేనేజర్ అంజయ్యకు సమాచారం ఇచ్చారు. నొప్పులు మరింత ఎక్కువ కావడంతో బస్టాండ్‌లోని స్వీపింగ్ సూపర్‌వైజర్ సైదమ్మ, సిబ్బంది శ్రవంతి, లావణ్య, భవాని, రేణుక కలిసి పురుడు పోయగా.. పండంటి పాపకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమం గా ఉన్నారు. ఇద్దరినీ 108 వాహనంలో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఎవరూ తోడులేని వలస కార్మికురాలికి పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందిని పలువురు అభినందించారు.

ఎంసీహెచ్ ఎదుట ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

## సర్కారు దవాఖానలో స్పర్శ కోల్పోయిన బాలింత

- శస్త్రచికిత్సలో ఎంసీహెచ్ వైద్యుల నిర్లక్ష్యం!
- దవాఖాన వద్ద బాధిత కుటుంబీకుల ఆందోళన

మంచిర్యాల ఏసీపీ, జూన్ 16: ఓ గర్భిణికి వైద్యులు శస్త్రచికిత్స చేసి పురుడుపోసిన అనంతరం నడుము నుంచి కాళ్ల వరకు స్పర్శను కోల్పోయింది. ఆపరేషన్ సమయంలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే బాలింత స్పర్శ కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా, శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా పాత బెల్లంపల్లికి చెందిన గర్భిణి ఆవునూరి గంగ ఈ నెల 9న (ఆదివారం) డెలివరీ కోసం మాతా, శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చింది. ఈ నెల 10న (సోమవారం ఉదయం) వైద్యులు ఆపరేషన్ చేయగా బాబుకు జన్మనిచ్చింది. వారం రోజులు గడిచిన తర్వాత ఆమె నడుము నుంచి కాళ్ల భాగం వరకు స్పర్శను కోల్పోయింది. భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు వైద్యులకు తెలుపగా స్కానింగ్ చేసుకుని రమ్మన్నారు. ఆ స్కానింగ్‌లో నడుము, కాళ్లకు సంబంధించిన నరం కట్ అయినట్టు వెల్లడించారు. ఆపరేషన్ సమయంలో వైద్యుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని కుటుంబ సభ్యులు దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వైద్యులతో మాట్లాడించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం బాలింతను ప్రత్యేక అంబులెన్సులో హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు.

MASS BLOCKBUSTER
నేడే చూడండి
SUDHEER BABU IN
HAROM HARA
-THE REVOLT-
A GNANASAGAR DWARAKA FILM
PRODUCED BY SUMANTH G NAIDU
A CHAITAN BHARADWAJ MUSICAL
సంధ్య 35 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.50,4.30,11.00PM
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 11.10,1.45,7.50,11.05
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.25,10.25
PVR గలేరియా- పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.45,1.45,7.50,11.05
PVR ప్రెస్టన్ ప్రైమ్- గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,4.15,7.30,10.45
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.10,1.20,7.25,10.40
PVR ఎపిఐ ఎ/సి - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.25,7.35,10.50
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 10.40 12.50,7.25,10.30
INOX పల్లవి నెక్సెస్ మాల్స్ - కూడిగూడ 10.35,1.10,7.45,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.05,1.20,7.25,10.40
AMR ఎఎంఆర్- మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట 10.00,4.00,7.15,10.00
MOVIETIME ప్లాటినమ్- గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55
Cinepolis లులు మాల్- కూకట్‌పల్లి 10.00,1.20,7.50PM
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45PM
Cinepolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.50,1.45,10.45PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 11.00,1.35,10.45PM
మీరజ్ పినిమాస్ - ఐడిఏఎల్ 2.10,10.35PM
మీరజ్ పినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 2.00,11.00PM
పిపి స్క్రీన్ -ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50
టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30PM
విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 11.00,1.50,7.30,10.30
పినిప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.40,7.30,10.30
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.50,4.40,10.30PM
రాధిక ఎ/సి - కాప్రా 10.50,7.35,10.30PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ప్రసాద్ ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50
అపర్ణ పినిమాస్ - నల్లగుట్ట 10.25,1.00,4.45,7.20,10.30
ఎఎఐ సినిమాస్ - అమీర్‌పేట 10.15,1.20,4.30,7.35,10.40
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45
జెపి ఎ/సి - చందానగర్ 10.45,4.40,7.25,10.25
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.50,1.50,7.35,10.35
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.357.15,10.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్
సంపూర్ణ - వనస్థలిపురం
శివశక్తి - కాప్రా
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
సంగీత - ఆర్.సి.పురం
ఈశ్వర్ - అత్తాపూర్
జగదాంబ - ఫుట్‌కేసర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
రామకృష్ణ ఎ/సి - అబిడ్స్
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
నరకి 70 ఎ/సి - అల్వాల్
వైజయంతి - నాచారం
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ
తాళ్ళూరి ఎ/సి - ఇసి.ఐ.ఎల్
విజేత ఎ/సి - బోరబండ
శ్రీరాములు - మూసాపేట
సూపర్ - బాలాపూర్
శ్రీసాయిరాం- మల్కాజ్‌గిరి
సాయిరంగ - మియాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
BR హైటెక్ - మాదాపూర్
ప్పష్ప 70 ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ 70 - అంబర్‌పేట
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల 2.00,9.00
ముక్త సెన్షేషన్ - భైరతాబాద్
లక్ష్మికళ - మూసాపేట
సంతోష్ - ఇబ్రహీంపట్నం
వరంగల్ జిల్లా
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
పివిఆర్ యాప్‌ల - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
ఏషియన్ అశోక - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట్
లక్ష్మీ - మహబూబాబాద్
శాంతి 70 ఎ/సి - మరిపెడ
కృష్ణ ఎ/సి - జనగాం
ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
భద్రాద్రి జిల్లా
ఐనోవ 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
ఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం
లక్ష్మిశ్రీనివాస ఎ/సి - మధర
పికారామ ఎ/సి- మణుగూర్
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
కకాంజలి ఎ/సి - ఇల్లందు
కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్
ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
VLS శ్రీరామ - జగిత్యాల
VKM ఎ/సి - హుస్నాబాద్
ఏషియన్‌పటారాజ్ - సిరిసిల్ల
పండిత ఎ/సి - పెద్దపల్లి
ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
దీకా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఏషియన్ ప్రియా 70 - కామారెడ్డి
పివిఆర్ పినిమాస్ - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ
మహబూబాబాద్ జిల్లా
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
ఎవిడి కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
పినిమాస్ - గద్వాల్
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
వెంకటరమణ ఎ/సి- జడ్చర్ల
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వెంకటేశ్వర ఎ/సి - అమన్‌గల్
భువనేశ్వరి ఎ/సి- ఐజా
పల్లాంత జిల్లా
పివిఎన్ పినిమ్యాక్స్ - నల్లొండ
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
పిష్ణురామ్ ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
వెంకటేశ్వర - మిర్యాలగూడ
పట్రోప్ 70 ఎ/సి - మిర్యాలగూడ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
పసుంధర ఎ/సి - భువనగిరి
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
ఫిక్చర్‌హౌప్ ఎ/సి - ఆసిఫాబాద్
మహబూబ్ 70 ఎ/సి - దేవరకొండ
పిటి రామ్‌రాజ్ - తిరుమలగిరి
మిలప 70 ఎ/సి - చిట్యాల
ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
జెమిని - మంచిర్యాల
ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
మహసంద ఎ/సి - లక్షెట్టిపేట